GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## కెసిఆర్ ను కలిసిన బి ఆర్ఎస్ విప్ లు

**టీ మీడియా, ఫిబ్రవరి 5, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీవివేకానంద్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ శాసనమండలి బి ఆర్ ఎస్ విప్ లు గా అవకాశమిచ్చిన సందర్భంగా బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

సంపుటి : 7 | సంచిక : 225 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 06-02-2025 | పేజీలు : 3

# మతి తప్పిన మదపిచ్చోళ్లు..

## ఒకడి టార్గెట్ 100.. మరొకడి టార్గెట్ 300

## తెలుగురాష్ట్రాల్లో నలుగురు కామోన్మాదులు



**టీ మీడియా, ఫిబ్రవరి 5,హైదరాబాద్ బ్యూరో :**

### వందమంది నా టార్గెట్ అంటాడొకడు..

ట్రిపుల్ సెంచరీ కొట్టాకే విశ్రమిస్తానంటాడు ఇంకొకడు.. అపరిచితుడి వేషం కట్టి నమ్మించి అమ్మాయిల మానప్రాణాల్ని పణంగా పెట్టి కోట్లు కొల్లగొడతాడు ఇంకొకడు.. వయసు మళ్లిన ముసలోళ్ల మీద కూడా అఘాయిత్యానికి పాల్పడతాడు మరొకడు.. పశువుల్ని కూడా వదిలిపెట్టనంత క్రూరంగా ఘోరంగా మతి తప్పి మదపిచ్చి పట్టి.. ఊరుమీద పడే తోడేళ్ల కథలు ఎన్నంటే ఏం చెప్పగలం..? ఇలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కామపిశాచులు రెచ్చిపోతున్నారు.. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో వెలుగుచూసిన కొన్ని నికృష్టమైన ఉదంతాలు.. సమాజాన్ని చీడపురుగులు ఎంత పట్టిపీడిస్తున్నాయో అర్థమౌతోంది.

**కామాతురాణాం**

**నభయం నలజ్జ.. కామంతో కళ్లు మూసుకుపోయినవాడికి సిగ్గూ భయం రెండూ ఉండవు. మరి.. సమాజం పట్ల బాధ్యత ఉంటుందని ఎలా అనుకుంటాం.. ఎందుకు ఆశిస్తాం? అక్షరం ముక్క రానివాడైనా.. మాస్టర్స్ డిగ్రీ చదివినవాడైనా.. అందరిదీ అదే బాపతు. ఎవ్వరికీ కనీస ఇంగితం లేదు. చట్టాలంటే భయం లేదు. ప్రస్తుతానికి తెలుగురాష్ట్రాల్లో ఓ నలుగురు కామోన్మాదులపై ఇంట్రస్టింగ్ టాక్ నడుస్తోంది. మతితప్పి, మదమెక్కిన కామ పిశాచుల స్వైరవిహారం సమాజంలో ఏ రేంజ్‌లో నడుస్తోందో తెలుస్తోంది.**

బత్తుల ప్రభాకర్.. మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్.

బత్తుల ప్రభాకర్.. మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్%% 80కి పైగా కేసులున్న ఘరానా దొంగ.. మూడేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతూ.. ఎట్టకేలకు గచ్చిబౌలిలోని ఓ పబ్బులో దొరికాడు. పోలీసులపైనే ఫైరింగ్ చెయ్యబోయి.. అరెస్టయ్యాడు. రిమాండ్‌కు తరలించారు. అతగాడుండే రూమ్‌కి వెళ్లి వాడి క్రిమినల్ నేచర్ చూసి పోలీసులే షాకయ్యారు. నెలకు లక్ష రూపాయలు అద్దె ఇస్తూ.. ఖరీదైన ఇంట్లో లావిష్ లైఫ్ ఎంజాయ్ చేస్తున్న ప్రభాకర్‌కి సినీ ఫక్కీలో రెక్కీ నిర్వహించి సింగిల్‌గానే దొమ్మీలు, దోపిడీలు చేయడం హాబీ.. ఈ నేరగాడికి ఇంకో మాయరోగం కూడా ఉంది. అతడి ఛాతీ మీదుండే టాటూల్ని డీకోడ్ చేస్తే.. విస్తుగొలిపే విషయాలు తెలిసొచ్చాయి. ముఖ్యంగా ఎడమవైపు ఆఠీను గుర్తుతో కూడిన ఆ వన్‌డబుల్‌జీరో కథేంటి..? వందమంది అమ్మాయిల్ని ట్రాప్ చేసి ఎంజాయ్ చేయాలన్నది తన టార్గెట్టట. గుండెల మీద పచ్చబొట్టు పొడిపించుకుని మరీ టార్గెట్ పెట్టుకున్నాడంటే.. ఈ కామాంధుడి మురికి లీలామృతం ఏ పాటిదో అర్థమౌతోంది. ఇప్పటిదాకా ఎంతమంది ఆడపిల్లల జీవితాల్ని కబళించాడు.. వీడి రాడార్‌లో ఇంకెంతమంది అమ్మాయిలున్నారు అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

### కసాయి గాడు..మస్తాన్ సాయి

మస్తాన్ సాయి అనే ఇంకొకడి టార్గెట్టయితే అంతకుమించి. ఏకంగా 300 మంది అమ్మాయిల పరువుని బ్లూఫిలింస్‌లో దాచిపెట్టాడీ కసాయిగాడు. లావణ్య-రాజ్‌తరుణ్ లవ్వాయణంలో వెలుగుచూసిన ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ పేరే పేరు మస్తాన్ సాయి. ఇంతవరకూ లావణ్య వైవాహిక జీవితంలో మాత్రమే తనదైన పాత్ర పోషించిన ఇతగాడి మీద లేటెస్ట్‌గా మరో కేసు నమోదైంది. ఆ కేసు డీటెయిల్స్ చూస్తే.. కళ్లు బైర్లు గమ్ముతాయి..వందకాదు రెండొందలు కాదు.. ఏకంగా 300మంది అమ్మాయిల బతుకుల్ని బజారుకీడ్చిన శాల్తీ ఇది. ప్రేమ పేరుతో ఆడపిల్లల్ని ముగ్గులోకి దింపడం.. పెళ్లి చేసుకుంటానని.. యూట్యూబ్‌లో అవకాశాలిస్తానని ఆశ పెట్టడం.. ఇదీ వీడి

మిగతా 3లో..

## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ కోటి నజరానా

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 5,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన యువ క్రికెటర్ గొంగడి త్రిష ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అండర్-19 మహిళల వరల్డ్ కప్‌లో తన అద్భుత ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేసిన త్రిషను సీఎం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

### కోటి రూపాయల ప్రోత్సాహకం..

జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి త్రిష ప్రతిభను కొనియాడుతూ కోటి రూపాయల నజరానా ప్రకటించారు. "నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది. భవిష్యత్తులో భారత జట్టును మరింతగా గెలిపించాలి" అంటూ ఆమెకు ప్రోత్సాహం అందించారు. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెటర్లు ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

### ధృతి కేసరికి రూ. 10 లక్షల నజరానా

అండర్-19 మహిళల వరల్డ్ కప్ టీమ్‌లో సభ్యురాలిగా నిలిచిన మరో తెలంగాణ క్రీడాకారిణి ధృతి కేసరి ను కూడా సీఎం అభినందించారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 10 లక్షల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

### కోచ్, ట్రైనర్లకు కూడా ప్రోత్సాహం

కేవలం క్రీడాకారులకే కాకుండా, వారిని తీర్చిదిద్దిన కోచ్‌లు, ట్రైనర్లకు కూడా గుర్తింపు ఇవ్వడం ప్రభుత్వం యొక్క లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అండర్-19 మహిళల టీమ్ హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినిలకు చెరో 10 లక్షల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. మహిళా క్రీడాకారుల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. "మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది" అని తెలిపారు.

## ట్రంప్ ఆర్డర్ ఎఫెక్ట్?

**- అమెరికా నుంచి అమృత్‌సర్‌కు 104మంది భారతీయులు**



**టి మీడియా, ఫిబ్రవరి 5, ఢిల్లీ :** అమెరికా నుంచి 104 మంది భారతీయులతో కూడిన విమానం భారత్ చేరింది. టెక్సాస్ నుంచి వచ్చిన -17సైనిక విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో బుధవారం మధ్యాహ్నం 1.55కు ల్యాండ్ అయింది. అక్రమ వలసదారులని ఆరోపణలు ఎదుర్కొంటున్న వీరిలో పంజాబ్‌కు చెందినవారు 30 మంది, హరియాణా, గుజరాత్‌కు చెందినవారు 33 మంది చొప్పున ఉన్నారు. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర నుంచి ముగ్గురు చొప్పున, ఇద్దరు చండీగఢ్‌కు చెందినవారు ఉన్నారు.

భారత్‌కు వచ్చిన వారిలో 25 మంది మహిళలు, నాలుగేళ్ల చిన్నారి సహా 12మంది మైనర్లు ఉన్నారు. 48 మంది 25 ఏళ్ల లోపువారు ఉన్నారు. టెక్సాస్ నుంచి వచ్చిన అమెరికా సైనిక విమానంలో 11 మంది సిబ్బంది, 45 మంది అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు చెందిన వారిలో గురుదాస్‌పుర్, అమృత్‌సర్, తర్న్‌తరణ్, జలంధర్, నవాన్ షహర్, పటియాలా, మొహాలీ, సంగ్రూర్ జిల్లాకు చెందినవారు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

### త్వరలో భారత్‌కు మరికొంత మంది!

రెండోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ట్రంప్ అమెరికాలో అక్రమంగా ఉంటున్నవారిని స్వదేశాలకు తిప్పి పంపేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇప్పటికే కెనడా, మెక్సికోకు చెందిన వేలాది మందిని దశలవారీగా స్వదేశాలకు పంపిన అగ్రరాజ్యం- భారత్‌కు చెందిన 17,940 మంది అక్రమంగా ఉంటున్నట్లు గుర్తించింది. వారిని దశలవారీగా స్వదేశానికి పంపనుంది. తొలి విడతలో 104 మందిని %జ%-17 సైనిక విమానంలో పంపింది. మరో 2,467 ఎన్‌ఫోర్స్‌మెంటు నిర్బంధంలో ఉన్నారు. మరోవైపు, పంజాబ్‌కు చెందిన వారిలో అనేకమంది డంకీ మార్గాలతోపాటు లక్షలాది రూపాయలు ఖర్చుచేసి అమెరికాలో అక్రమంగా ప్రవేశించినట్లు తెలుస్తోంది.

### 'వారిని చట్టబద్ధంగా తీసుకొస్తాం'

ప్రధాని నరేంద్రమోదీ వచ్చేవారం అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో తొలి బృందం భారత్‌కు చేరింది. రెండోసారి ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. అమెరికా సహా విదేశాల్లో అక్రమంగా ఉంటున్న భారతీయులను చట్టబద్ధంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ శాఖ ఇదివరకే ప్రకటించింది. అక్రమ వలసలకు భారత్ వ్యతిరేకమని, దానివల్ల అనేక సంఘటిత నేరాలకు సంబంధం ఉండే ప్రమాదం ఉందని పేర్కొంది.




## ఢిల్లీలో ముగిసిన పోలింగ్..

### ఆప్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్..

### అధికార మార్పిడి : మెజారిటీ ఎగ్జిట్ పోల్స్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, ఢిల్లీ :**అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6గంటలు దాటినా.. క్యూలైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు.. కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్, జంగ్‌పూర్, అకోలా నియోజకవర్గాలు మినహా మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లను ఓటు వేయకుండా బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారని ఆప్ నేతలు ఆరోపించారు. సీలంపూర్‌లో అయితే ఆప్ కార్యకర్తలు బురా? ధరించి దొంగ ఓట్లు వేస్తున్నారని బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయ్యింది. పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్ ఉంది. గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా కొన్ని నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు.ఢిల్లీలో అంచనాలను మించి పోలింగ్ శాతం నమోదవడంతో.. అంచనాల్లో పార్టీలు తలమునకలవుతున్నాయి. 2020 ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 44.52 శాతం పోలింగ్ నమోదైంది.. 2025లో సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్%% గత ఎన్నికలతో పోలిస్తే 13 శాతం పోలింగ్ పెరిగింది.. పెరిగింది అనుకూల ఓటా..? ప్రతికూల ఓటా..? అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంచనావేస్తున్నాయి..శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది. ఇప్పటివరకు ఢిల్లీలో అత్యధికంగా ముస్తఫాబాద్‌లో 66.7 శాతం పోలింగ్ నమోదయ్యింది. కరోల్‌బాగ్‌లో అత్యల్పంగా 47.4 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఢిల్లీలో కోటి 56 మంది ఓటర్లు ఉన్నారు. 700 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చబోతున్నారు.

**అధికార మార్పిడి**


దిల్లీలో అధికార మార్పిడి తప్పదని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఈసారి భారతీయ జనతా పార్టీ-బీజేపీ విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. 70 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. 40 నుంచి 44 స్థానాల్లో బీజేపీ కూటమి, 25 నుంచి 29 స్థానాల్లో ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్ సున్నా లేదా ఒక స్థానం గెలిచే అవకాశం ఉందని పీపుల్స్ ఇన్‌సైట్ పేర్కొంది. బీజేపీ కూటమికి 39 నుంచి 45, ఆమ్‌ఆద్మీకి 22 నుంచి 31, కాంగ్రెస్ సున్నా లేదా రెండు స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని ట్రైమ్స్ నౌ అంచనా వేసింది. 39 నుంచి 49 స్థానాల్లో బీజేపీ కూటమి, 21 నుంచి 31 స్థానాల్లో ఆమ్‌ఆద్మీ, కాంగ్రెస్ సున్నా నుంచి 1 స్థానం గెలిచే అవకాశం ఉందని పీ-మార్క్ అంచనా వేసింది.

### ఆప్ గెలుస్తుంది

దిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ-ఆప్ అధికారాన్ని చేపడుతుందని కేకే సర్వే అంచనా వేసింది. ఆప్ కు 44, బీజేపీ కూటమి 26 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తెలిపింది. ఎగ్జిట్ పోల్స్ అంచనా నిజమైతే దిల్లీలో 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేపట్టనుంది.

## ప్రధాని మోదీ పుణ్యస్నానం

**- గంగమ్మకు ప్రత్యేక పూజలు**



**టీ మీడియా, ఫిబ్రవరి 5, ప్రయోగ రాజ్ :** ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. బుధవారం ఉదయం11 గంటలకు త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచారించారు. కాషాయ రంగు వస్త్రాలు ధరించిన మోదీ, మెడలో రుద్రాక్ష మాలను వేసుకున్నారు. త్రివేణి సంగమంలో గంగాదేవిని, సూర్యుడిని స్మరిస్తూ రుద్రాక్షలతో జపం చేశారు. అనంతరం నదికి పాలు, పూలు, నీటిని సమర్పించి మోదీ హారతి ఇచ్చారు.ముందుగా దిల్లీ నుంచి ప్రయాగ్?రాజ్?కు ప్రత్యేక విమానంలో చేరుకున్న ప్రధాని, అరైల్ ఘాట్?కు వెళ్లారు. అనంతరం అక్కడ నుంచి త్రివేణి సంగమం వద్దకు మోదీ బోటులో బయల్దేరారు. ఆయనతో పాటు ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ బోటులో విహరించారు. ఘాట్ల వద్ద నిలుచున్న యాత్రికులకు మోదీ- అభివాదం చేస్తూ పడవలో ముందుకుసాగారు.మోదీ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటన సమయంలో ప్రొటోకాల్ ప్రకారం సంగమం వద్ద ఇతరులను అనుమతించలేదు.

### ఆ క్షణం దైవిక అనుభూతి కలిగింది

మహా కుంభమేళా సందర్శన తనకు లభించిన ఆశీర్వాదమని పర్యటన అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. సంగమంలో స్నానం చేసిన క్షణం దైవిక అనుభూతిని కలిగించిందని రాసుకొచ్చారు. సంగమంలో పాల్గొన్న కోట్లాది మంది మాదిరిగానే తానూ భక్తి స్ఫూర్తితో పులకించిపోయాయని వివరించారు. అందరికీ శాంతి, జ్ఞానం, మంచి ఆరోగ్యం, సామరస్యాన్ని గంగామాత అనుగ్రహించాలని ఆకాంక్షించారు. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి తీర్థయాత్రల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడానికి మోదీ చర్యలు తీసుకుంటున్నారని అంతకుముందు ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమైంది. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు జరిగే ఈ వేడకకు ఇప్పటివరకు అనేక మంది ప్రముఖులు, సామాన్య పౌరులతో కలిపి 38 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు.



## టీటీడీలో ఆ ఉద్యోగులపై చర్యలు..

**18 మందికి మెమోలు జారీ**

**టీ మీడియా, ఫిబ్రవరి 5, తిరుమల :** పవిత్రతే లక్ష్యం.. భక్తుల మనోభావాలే ముఖ్యం.. అంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)

3లో..




## విశాఖ కేంద్రంగా దక్షిణకోస్తా రైల్వేజోన్

**- అధికారిక ఉత్తర్వులు జారీ**

**టి మీడియా, ఫిబ్రవరి 5, ఢిల్లీ :**

3లో..

# సైన్స్ ఫెయిర్లు సృజనాత్మకత శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలు

## జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని



**టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :** సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ మూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫేర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డీ.ఈ.వో మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

## జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు

**టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షునిగా రెండవ పర్యాయం నియమితులైన డి.నారాయణ ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త, మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, విష్ణు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం డి. నారాయణను బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటి కురుమూర్తి , జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వనపర్తి జిల్లా జి.కురుమూర్తి , జిల్లా కార్యదర్శి తిరుపతయ్య యాదవ్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు ఉందేకోటి అంజి, బీసీ సంఘం జిల్లా నాయకులు కృష్ణ పట్టణ నాయకులు మూర్తి, మహేష్ రాము అశోక్ పాల్గొన్నారు.



# వర్షాలకు నీళ్లు నిలబడే ప్రాంతాలు

## -పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 5,** మేడ్చల్:దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, దుండిగల్ మున్సిపల్ పరిధిలో అధిక వర్షాలకు నీళ్లు నిలబడే ప్రాంతాలను పరిశీలించినారు, బహదూర్ పల్లి వైన్స్ దగ్గర, టెక్ మహీంద్రా దగ్గర, గండి మైసమ్మ చౌరస్తా, సారేగూడెం బస్ స్టాప్, గాగిల్లాపూర్ చైతన్యకాలనీ,బౌరంపేటమల్లంపేట, దుందిగల్ ఏరియాలలో, రాబోవు రోజులలో ప్రజలు ఇబ్బంది పడకుండా, వాటర్ లాగిన్ ఏరియాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని, పనులను చేపట్టాలని, మున్సిపల్ ఇంజనీర్ కి సూచించినారు,ఈకార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ మహిళా నాయకురాలిని పరామర్శించిన

## అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం హరిజనవాడ 21 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు గంధం చంద్రమ్మ వయసు 95 సంవత్సరాలు వారు కొంతకాలంగా అరోగ్యం బాగు లేక పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది . విషయం తెలుసుకున్న 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ , గంధం నాగరాజు , పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి అందరు కలిసి గంధం చంద్రమ్మ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.



# విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

**టీ మీడియా,ఫిబ్రవరి 5, ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని బాలకృష్ణపూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి ఆసుపత్రి పాలయ్యారు ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో సిగ్గుచేటు, తక్షణమే ఈ యొక్క ఫుడ్ పాయిజన్ పట్ల పై ఉన్నత అధికారులతో విచారణ జరిపించి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజైవైఎం నాయకులు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తంలో గురుకులాలలో కస్తూరిబా గాంధీ హాస్టల్లో సంక్షేమ గురుకుల హాస్టల్లలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని,ఇకనైనా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య వైద్యం ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్, బీజెపి మండల అధ్యక్షులు అశోక్ , అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సాయి కుమార్, ఉదయ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు





# అభిమాన నాయకునికి అభినందనల వెల్లువ..

**టీ మీడియా, ఫిబ్రవరి 5,** మేడ్చల్:తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గాఎమ్మెల్యే కె.పి. వివేకానందని పార్టీ అధినేత మరియు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నియమించిన సందర్భంగా, ఈ రోజు పేటబషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు మరియు సభ్యులు ఎమ్మెల్యేకి సన్మానము చేసి, అభినందనలు తెలిపారు..

కలవరపెడుతోన్న

# చిట్ ఫండ్ ఆర్థిక మోసం

## -కేసు నమోదు

**టి మీడియా,ఫీబ్రవరి 4, నరసరావుపేట :** టౌన్ పోలీస్ స్టేషన్ లో సాయి సాధనా చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులపై మొత్తం పెట్టుబడిదారులను మోసం చేసినందుకు క్రైమ్ నెం. 22/2025 కింద కేసు నమోదు చేయబడినట్లు సీఐ చరణ్ మీడియాకు వెల్లడించారు.ఫిర్యాదుదారు వేలూరి సుబ్బా రెడ్డి ఇచ్చిన సమాచారానికి అనుగుణంగా, పాలడుగు పుల్లారావు (మేనేజింగ్ డైరెక్టర్) మరి కొందరు భాగస్థులు పై కేసు నమోదు చేశామన్నారు.



ఫిర్యాది మరియు అనేక మంది పెట్టుబడిదారులు చిట్ ఫండ్ పాలిసీలలో నిధులు చెల్లించినా, నిర్వాహకులు చిట్టీల వేలం నిర్వహించకుండాసేకరించిన మొత్తాన్నిఅక్రమంగా దుర్వినియోగం,మోసంచేసి పారిపోయారు. పెట్టుబడిదారులు నిధులు పెట్టే ముందు జాగ్రత్తలు పాటించాలని, మోసపోతున్నట్లు అనుమానం ఉన్న పక్షంలో నరసరావుపేట %×% టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సీఐ చరణ్ పిలుపునిచ్చారు.

# మిక్సీలో గ్రైండ్ చేసి కల్తీ పాల తయారీ

## -పామాయిల్, ఉప్పు, మాల్టోడెక్సిన్ పౌడర్

**. టీ మీడియా, ఫిబ్రవరి 5, అనంతపురం:** ప్రస్తుత రోజుల్లో కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా ఉంది పరిస్థితి. పాలలో చిక్కదనం కోసం పామాయిల్, ఉప్పు, మాల్టోడెక్సిన్ పౌడర్‌ను నీళ్లలో కలిసి.. తర్వాత ఆ మిశ్రమాన్ని పాలల్లో మిక్స్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు కంత్రిగాళ్లు. అనంతపురం జిల్లాలో వెలుగులోకొచ్చిన ఈ ఘటన విస్తుపోయేలా చేస్తోంది. కెమికల్స్ కలిసిన కల్తీ పాలను అనంతపురం పరిసర ప్రాంతాల్లోని డెయిరీలకు సైతం సరఫరా చేస్తున్నట్లు తేలింది.అనంతపురం జిల్లా రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామంలో పక్కా సమాచారంతో రంగంలోకి దిగారు విజిలెన్స్ అధికారులు. కల్తీ పాల తయారీ కేంద్రాలపై దాడులు చేపట్టారు. పాల చిక్కదనం కోసం వినియోగిస్తున్న మిశ్రమాలను స్వాధీనం చేసుకున్నారు. కల్తీ పాల తయారీ కేంద్రాలను సీజ్ చేశారు. టెస్ట్‌ల నిమిత్తం కల్తీ పాలను ల్యాబ్ పంపారు అధికారులు. రిపోర్ట్ ఆధారంగా చర్యలుంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇలా ఓ 100 మంది కల్తీ గాళ్లు ఇలా పాలను తయారు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే అనంతపురం పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రజలందరూ తాగే పాలలో 80% కల్తీ పాలే తాగుతున్నారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్ధారించారు. ఇళ్లకు వచ్చి పాలు పోసే వాళ్ల దగ్గర్నుంచి%ఠా% పాల డైరీలో తయారై%ఠా% బయటకు వచ్చే పాల ప్యాకెట్లు%ఠా%. కూడా కల్తీ పాలే అని విజిలెన్స్ అధికారులు అంటున్నారు.మొత్తంగా.. కల్తీ పాల ద్వారా గ్యాస్ట్రిక్ సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, పిల్లలలో ఎదుగుదలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వంటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు విజిలెన్స్ అధికారులు. బయట ఆహార పదార్థాలు కొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు



# ఎయిమ్స్ ఫ్యాకల్టీ కొరత

## -ఎంపి జైరాంలి రమేశ్ జైరాం రమేశ్

**టీ మీడియా, ఫిబ్రవరి 5,న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రుల్లో ఉన్న ఫ్యాకల్టీ కొరత కలవరపెడుతోందని కాంగ్రెస్ ఎంపి జైరాంలి రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఆయన ఇదే అంశాన్ని ఎత్తి చూపారు. రాజ్యసభలో ఎయిమ్స్ ఖాళీలపై తాను అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశవ్యాప్తంగా ఏడు ఎయిమ్స్ సంస్థలకు సంబంధించిన ఖాళీల భర్తీ వివరాలను మంగళవారం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఇచ్చిన గణాంకాలు కలవరపెడుతున్నాయని బుధవారం ఎక్స్ పోస్టులో జైరాం రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిమ్స్ న్యూఢిల్లీ, భోపాల్, భువనేశ్వర్, జోద్‌పూర్, రారుపూర్, పాట్నా, రిషికేశ్‌లలో ఫ్యాకల్టీ రేటు 24 శాతం నుండి 39 శాతం వరకు ఉన్నాయని రమేష్ చెప్పారు. రాజ్‌కోట్ ఎయిమ్స్‌లో 59.5 శాతం, బిలాస్‌పూర్‌లో 54 శాతం మేర ఖాళీల భర్తీ ఉంది. ప్రతిష్టాత్మక ఢిల్లీ ఎయిమ్స్‌లో కూడా ఖాళీలు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆయన అన్నారు. ఎయిమ్స్‌లో ఉన్న ఖాళీలు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినదే కాదు%ఠా% అధ్యాపకుల నాణ్యతను కూడా ఎత్తిచూపుతుందని ఆయన విమర్శించారు.కాగా, ఎయిమ్స్‌లో భర్తీ చేయాల్సిన ఖాళీలపై జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ స్పందించింది. ఎయిమ్స్ సంస్థల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆరోగ్య, సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## -విద్యార్థులకు ఆర్టీవో మానస విజ్ఞప్తి

**టీ మీడియా, ఫిబ్రవరి 5,** వనపర్తి బ్యూరో : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా మానవ జీవితానికి విజయ రహస్యాలు అని వనపర్తి ఆర్టీవో మానస అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో మానస హాజరయ్యారు. కబడి, కోకో క్రీడలను ఆమె ప్రారంభించి ఇరు జట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేశారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, చదువుతో పాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల గొప్పతనం గురించి క్రీడాకారులు తమ జీవితంలో సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరించారు. మదర్స్ ల్యాప్ హైస్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దే వికాస కేంద్రాలని అన్నారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి కొంత సమయం క్రీడల కోసం కేటాయించాలని సూచించారు. ప్రతిరోజు ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉండడంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుందని, దీంతో చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాగా గొప్ప క్రీడాకారులు కావాలని కలలు కంటారు కానీ అలా గొప్ప ఆటగాళ్లు కావాలంటే నిరంతర సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు. గొప్ప ప్రయత్నాలు చేస్తేనే ప్రపంచ స్థాయి ఆటగాళ్లలో మీరు ఒకరు కావచ్చని, చరిత్రలు అందరూ చదువుతారు కానీ కొందరు మాత్రమే చరిత్రను సృష్టిస్తారని గుర్తు చేశారు. ఇవన్నీ గొప్ప ప్రయత్నాల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధే ధ్యేయం

## -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, ఫిబ్రవరి 5,** మేడ్చల్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 15వ తేది నుండి 18వ తేదీ వరకు మెట్కాన్ గూడా గాజులరామారంలో జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను మరియు తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# డోలీమోతల బాధలు ఎవరికి తెలుసు గిరిజనుల వెతలు

**టీ మీడియా, ఫిబ్రవరి 5,రావికమతం (అనకాపల్లి) :** కిలో మీటర్ల చొప్పున కాలినడకన వెళుతూ పొరపాటున ఎవరికైనా ఏమైనా ఐతే ? అంతే చెప్పలేం..! నేరేడు బంధ గ్రామస్తుల వెతలు ఎవరికి తెలుసు ? అధికారులకు తెలిసినా అనుమతులు లేవంటూ %ఠా% పట్టించుకోవడం లేదు.. ఆందోళనలు చేస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆ గిరిజనులకు డోలీమోతల బాధలు తప్పడం లేదు. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంధ గ్రామం గ్రామంలో విత్తనాల పండగ జరుగుతుంది. ఈ పండకు జికె వీధి మండలం పెద్దవలస పంచాయతీ పెద్దలంక గ్రామానికి చెందిన మర్రి బాబురావు (28) అత్తగారు ఉండే నేరేడు బంధ గ్రామంలో విత్తనాల పండగ జరుగుతుంది. కాబట్టి పండగ నిమిత్తం జెడ్ జోగంపేట గ్రామం నుండి నేరేడు బంధ గ్రామానికి కాలినడకన బయలుదేరి వెళ్లారు. మార్గం మధ్యలో బాబురావు స్పృహ తప్పి పడిపోయాడు. నేరేడు బంధ గ్రామస్తులు చరణ్. సంజీవ్ అనే యువకులు కలిసి కొత్తకోట గ్రామానికి వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి తిరిగివస్తూ %ఠా% మార్గ మధ్యలో మర్రి బాబురావు స్పృహ తప్పి పడిపోయి ఉండటాన్ని చూశారు. వెంటనే బాబురావు చుట్టాలకు గ్రామంలో ఉన్న ఈశ్వరరావు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో వెంటనే గ్రామం నుండి కొంతమంది మహిళలు వచ్చి స్పృహ తప్పిపోయిన బాబురావును మంచినీళ్లతో ముఖాన్ని కడిగి నీళ్లు తాగించడంతో అతడు స్పృహలోకి వచ్చాడు. బాబురావు నడవలేకపోవడంతో అతడి మామ, కుటుంబ సభ్యుల సహాయంతో డోలి కట్టుకొని 2.1/2 కిలోమీటర్లు వరకు మోసుకొని వెళ్లారు.



# పార్టీ విప్ కు శుభాకాంక్షలు

## - తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 5, మేడ్చల్**:శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ కేపీ.వివేకానంద్ ని ఈరోజు కొంపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు పీ.వి. భాస్కరరెడ్డి ,కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, బిల్డర్ ఇల్ల గణేష్ ,అనిల్ కుమార్,యువ నాయకులు సాయిరాంరెడ్డి,సోమిరెడ్డి,వల్లూరి ప్రసాద్,రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలను సాధించాలి

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో : విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా పట్టణంలోని వున్న చాణక్య స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చు కోవాలని విద్యార్థిగా ఎదిగే క్రమంలో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలూర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమంలో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని,విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు. అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు.ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, చాణక్య స్కూల్ ప్రిన్సిపాల్, సాజుపాల్, చాణక్య స్కూల్ హెడ్మాస్టర్, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# టీటీడీలో ఆ ఉద్యోగులపై చర్యలు..

## 18 మందికి మెమోలు జారీ

టీ మీడియా, ఫిబ్రవరి 5, తిరుమల :పవిత్రతే లక్ష్యం.. భక్తుల మనోభావాలే ముఖ్యం.. అంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తోంది.. ఈ క్రమంలోనే.. తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కొండపై అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభించింది. 18మంది అన్యమత ఉద్యోగులను గుర్తించి వారికి మెమోలివ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కొంతమంది అన్యమత ఉద్యోగులు తిరుమల పవిత్రను దెబ్బతీస్తున్నారంటూ టీటీడీ పేర్కొంటోంది.. గత ఏడాది నవంబర్? 18న నిర్ణయించిన తీర్మానం ప్రకారం.. హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి ఉద్యోగం పొందిన కొందరు%ౌ% అన్యమతాన్ని ప్రోత్సాహిస్తున్నారంటూ చర్యలు ప్రారంభించింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అదేశాలతో టీటీడీలో అన్యమత ఉద్యోగులపై చర్యలు ప్రారంభించారు ఉన్నతాధికారులు..ఇతర మతాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటూనే%ౌ% టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటున్న 18 మంది ఉద్యోగులపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు. 18 మంది అన్యమత ఉద్యోగుల్లో



ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.సదరు ఉద్యోగులు టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని బీఆర్ నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని టీటీడీ బోర్డు తీర్మానించింది. దీని ప్రకారం.. టీటీడీ అధికారులు 18 మంది ఉద్యోగులకు మెమో జారీ చేశారు.

# రైతుల శ్రేయస్ కోసం నిరంతర కృషి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 5,వనపర్తి బ్యూరో :** రైతుల శ్రేయస్సు కోసం మార్కెట్ కమిటీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని మార్కెట్ యార్డ్ కు ధాన్యాన్ని తీసుకు వస్తున్న రైతులకు చేతోడు వాదడుగా మార్కెట్ కమిటీ ఎల్లవేళలా కృషి చేస్తుందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ చాంబర్ లో జరిగిన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి మార్కెట్ యాడ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా వనపర్తి కొత్త సమీపంలో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో మీటర్లను ఏర్పాటు చేయడమే కాక చుట్టుముట్టు జాలీలను రక్షణగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో నిర్మించిన షాపులను వినియోగం లోకి తీసుకొస్తామని వెంటనే షాపు యజమానులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యాడ్ షాపులను అందజేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. అంతేకాక వనపర్తి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని ఒక గ్రామం ఎంపిక చేసుకొని ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ పశువైద్య శిబిరాలలో మార్కెట్ యార్డ్ కమిటీ తరఫున ఉచిత మందులతో పాటు పశువైద్య శాఖ అధికారుల చేత చికిత్సలు కూడా నిర్వహిస్తామని ఈ కార్యక్రమం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక మార్కెట్ యాడ్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు విషయంలో

# జీవిత చిత్రీకరణ ఉన్నదే అసలైన సాహిత్యం

## -పుస్తకాల విష్కరణలో పలువురు వక్తలు

**టీ మీడియా,ఫిబ్రవరి 5,గోదావరిఖని :**వాస్తవ జీవిత చిత్రీకరణ ఉన్నదే అసలైన సాహిత్యమని,అది ప్రజలను ఆలోచంపచేసి మార్పును వేగవంతం చేయగలదని మంగళవారం రాత్రి గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ అధ్యక్షతన జరిగిన బుద్ధుడి నుండి గద్దర్ వరకు,అస్పృశ్య యోధుడు పుస్తకావిష్కరణ ల సభలో పలువురు వక్తలు అన్నారు.అభ్యుదయ రచయితల సంఘం,బివివి ట్రస్టు సంయుక్త ఆధవర్యంలో జరిగిన ఈ సభలో ప్రముఖ రచయిత కాలువ మల్లయ్య,బిక్ష్మయ్య అస్పృశ్యత జీవితంపై రాసిన అస్పృశ్య యోధుడు పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆవిష్కరించగా, బొజ్జ బిక్షమయ్య లాల్ నీల్ ఐక్యతను కోరుతూ తన టీవీ ఇంటర్వ్యూల ద్వారా పులవురి తో చేసిన అంశాలతో ప్రచురించిన బుద్ధుడు నుండి గద్దర్ వరకు అనే పుస్తకాన్ని రాష్ట్ర కనీస వేతన కమిటి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆవిష్కరించగా మొదటి పుస్తకాన్ని జర్నలిస్టు ఎం రాంమూర్తి,రెండవ పుస్తకాన్నిఅరసంరాష్ట్రఅధ్యక్షులుపల్లేరువీరస్వామిసమీక్షించారు.ఈసమావేశంలోరచయితలు,అరసరాష్ట్రకార్యదర్శిఏలేశ్వరం వెంకటేశ్,ప్రజానాట్యమండలినాయకులు కె.స్వామి,బివివి నిర్వాహకులు వై.యాకయ్య,బొజ్జ రవికుమార్ లు,మిరియాలరాజిరెడ్డి,మాదన కుమారస్వామి,ఐ కృష్ణ,జగదీశ్,సంకె రవి తదితరులు మాట్లాడారు.అస్పృశ్యత పై కె.స్వామి,కాసర్ల మల్లేశ్ లు పాడిన పాటలు అందరిని ఆలోచింప చేశాయి.



# జాతరకు కాంగ్రెస్ యువ నాయకుడికి ఆహ్వానం



**టీ మీడియా, ఫిబ్రవరి 5, మేడ్చల్:**మెట్టు కానిగూడ,గాజులరామారం, రాజీవ్ గాంధీ నగర్ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ జాతరకు రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు బొంగు నూరి కిషోర్ రెడ్డిని మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం వారి ఆహ్వానాన్నీ స్వీకరించి గుడికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పి. పండు యాదవ్, పి. యాదగిరి యాదవ్, పి. అంజి యాదవ్, పి. గోపాల్ యాదవ్. పి. శ్రీశైలం యాదవ్, ఈ. శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకా.. మాకు నువ్వేదిక్కు..

## -వృద్ధ తల్లిదండ్రుల ఆవేదన

**టీ మీడియా, ఫిబ్రవరి 5, జగిత్యాల:** జిల్లా కోరుట్లలో హృదయవిదారక సంఘటన చోటు చేసుకుంది. కోరుట్లలోని ఆనంద్ నగర్ లో తల్లిదండ్రులకు అన్నం పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ కొడుకు ఇంటి ఎదుట తల్లిదండ్రులు బైఠాయించారు. ఆనంద్ నగర్ కు చెందిన గంగాధర సుబ్బయ్య, లక్ష్మి దంపతులకు కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కొన్నేళ్లుగా వారి కొడుకు తల్లితండ్రుల పోషణ చూడక పోవడంతో వృద్ధదంపతులు వారి కూతురు ఇంట్లో ఉంటున్నారు. కొన్ని నెలల క్రితం బుచ్చయ్య అనారోగ్యం భారిన పడటంలో లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. అప్పు తెచ్చి వైద్యం చేయించుకున్నారు.. ఆ డబ్బులు వాటిని చెల్లించాలని కొడుకు దగ్గరికి వెళ్ళితే వెళ్లగొట్టాడు. వారు పెద్ద మనుషులను



ఆశ్రయించారు..కానీ..కొడుకు మాత్రం ఇంటికి రానివ్వడం లేదు. కడుపు కాస్త తిండి కుడా పెట్టడం లేదు. ఇటీవల %తీ.న.శీ% కార్యాలయం లో ఫిర్యాదు చేశారు. ఆర్.డి.ఓ జివాకర్ రెడ్డి.. కుమారుడు లింగమూర్తి ని పిలిపించి మాట్లాడారు. తల్లితండ్రుల పోషణ చూడాలని వారి ఖర్చులకు నెలకు రూ.3000ల నగదు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికి కుమారుడు పట్టించుకోలేదు.దీంతో వృద్ధ తల్లితండ్రులు చేసేదేమీ లేక కొడుకు ఇంటి ముందు బైఠాయించారు. చుట్టూ పక్కల వారు వచ్చి వారిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎండను సైతం భరించి అక్కడే కూర్చున్నారు. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఆందోళన కొనసాగిస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు..ఆ.. కొడుకు మనస్సు మాత్రం కరగడం లేదు. లేదంటే ఇతని పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు




# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## వై జానకి జూనియర్ సివిల్ జడ్జి

**టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :** న్యాయస్థానాలలో కక్షిదారులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి, ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని వనపర్తి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై. జానకీ అన్నారు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలల న్యాయస్థానం బాలల సంక్షేమ సమితి కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కక్షిదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలు మహిళలు, పిల్లలు, వృద్దులు విపత్తులో ఉన్న బాధితులు మూడు లక్షల రూపాయలు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయి అని వివరించారు. ఉచిత న్యాయ సేవలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ ఆదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్: 15100 సంప్రదించాలని ఉచిత న్యాయ సేవలతో కక్షిదారులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రాజేష్, డి. కృష్ణయ్య సఖి కేంద్ర లీగల్ కౌన్సిల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్- రాంబాబు, బాలల సంక్షేమ సమితి సభ్యులు , పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.




# విశాఖ కేంద్రంగా దక్షిణకోస్తా రైల్వేజోన్

## - అధికారిక ఉత్తర్వులు జారీ

**టి మీడియా, ఫిబ్రవరి 5, ఢిల్లీ :**విశాఖ రైల్వే జోన్ విషయంలో మరో కీలక అడుగుపడింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయనున్నారు. విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో దక్షిణ కోస్తా డివిజన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం డివిజన్‌గా పేరు మారుస్తున్నారు.132 సంవత్సరాల చరిత్ర ఉన్న వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తూ, దానిని విశాఖ డివిజన్‌గా పునర్నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని ఎంపీ భరత్ అన్నారు. విశాఖ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయం నగర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది కూటమి ప్రభుత్వం మరో విజయమని అభివర్ణించారు.విశాఖ డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందుతాయని, కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు లభించే అవకాశం ఉందన్నారు. కొత్త రైళ్లు, మెరుగైన ప్రయాణ సౌకర్యాలకు ఇది కీలక పరిణామం అని భరత్ చెప్పారు.మద్దతు ధర విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా మార్కెట్ కమిటీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని ఏ సమయంలో రైతుకు ఇబ్బంది వచ్చిన కమిటీ స్పందిస్తూ అర్ధరాత్రి కూడా మార్కెట్ యాడ్ ను సందర్శించి పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడమే కాక చిట్యాల గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యాడ్ ను కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. ఈ సమావేశాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పాలకవర్గ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, సురేష్, కృష్ణయ్య, గోపాల్ నాయక్, లతీఫ్, శారద, శాంతన్న తో పాటు జిల్లా మార్కెట్ శాఖ అధికారి స్వర్ణజీత్ సింగ్, మార్కెట్ కార్యదర్శి సరోజ తదితర మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్



టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :కాంగ్రెస్ పార్టీ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బిసి లకు అంతే శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పి 14 నెలలుగా ఊరించి ఇప్పుడు ఆదరాబాదరాగా సర్వే నిర్వహించి 42 శాతంగా తేల్చడాని బి.సి బిడ్డలను మరోసారి మోసం చేయడానికే అని పట్టణ అధ్యక్షులు జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్ ఆరోపించారు. కె.సి.ఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1.85 కోట్లు ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 1.64 కోట్లకు తిరోగమన దిశలో ఉండడమంటే ఇది కాంగ్రెస్ కుట్రే అని తేల్చారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిల ఓట్లు కొల్లగొట్టడానికి బి.సి ల పట్ల ప్రేమ ఒలకబోస్తూ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించకుండా కేంద్రం మీదికి నెపం నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకున్నారు అని అశోక్ దుయ్య బట్టారు.కేవలం 96శాతం సర్వే జరిగింది అని చెబుతున్న ప్రభుత్వం నిజాలను దాచిపెట్టి సభను తప్పుదోవ పట్టించిందని పట్టణ ప్రాంతాలలో కేవలం 35శాతం మాత్రమే ప్రజలు వివరాలు నమోదు చేసుకున్నారని 4శాతం మంది తమ వివరాలు నమోదు చేసుకోలేదని ఇన్ని తప్పు తడకలు పెట్టుకొని ఏట్లా బి.సి ల జనాభా శాతం 42 శాతం అని తెలుస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బి.సి.జనాభా లెక్క తేల్చి చట్టబద్ధత కలిపించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పి.రమేష్ గౌడ్ , నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ లెక్కల ప్రకారం 20శాతం మిగిలి పోయిన బి.సి.జనాభా లెక్కించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్ మాజీ కౌన్సిలర్ కంచె.రవి,గౌడ్ నాయక్,స్టార్.రహీమ్, చిట్యాల.రాము, తోట.శ్రీను,వజ్రాల. రమేష్ తదితరులు ఉన్నారు.

# వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీ

## -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 5, మేడ్చల్:కుత్బుల్లాపూర్** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలోఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, టి యు సి ఐ, ఐఎఫ్టియు,సిఐటియు నాయకులు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మద్దతుతెలిపారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూనిరసన ర్యాలీకి మద్దతుగా నిలుస్తానన్నారు.మోడీ ప్రభుత్వ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగింది అన్నారు.కార్మిక సంఘాలకు,నాయకులకు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్,గూడ ఐలయ్య గౌడ్, సిపిఎం లక్ష్మణ్, సీపీఐ ఉపమహేశ్వర్ రావు, క్రిష్ణ గౌడ్, జంగిర్, ఆంజనేయులు,సతీష్ బాబు,నాగరాజు, జనార్ధన్,జ్యోతి, లలిత,అచ్చమ్మ పాటు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అయ్యే వరకు ఉద్యమ

## -వడ్డెపల్లి శివకుమార్



**టీ మీడియా ,ఫిబ్రవరి 5,కాప్రా :** ఎస్సీ వర్గీకరణ జీవో జారీ అయ్యేవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమంఆగదని... వెయి గొంతులు లక్ష డప్పులతో మాదిగల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేలాచేస్తున్నామని, అన్నారు.ప్రభుత్వం వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయనిఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శివకుమార్ హెచ్చరించారు. వెయిగొంతులు... లక్ష డప్పుల కార్యక్రమాన్నిపురస్కరించుకొనిఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డెపల్లి శివకుమార్ జవహర్ నగర్ కార్పొరేషన్ లోని ఫైరింగ్ రేంజ్ నుంచి బాలాజీనగర్ప్రధాన చౌరస్తా వరకు బుధవారం డప్పులు, కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కుతాడిశ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు.అనంతరం ఫైరింగ్ రేంజ్ నుంచి బాలాజీనగర్ అంబేద్కర్ చౌరస్తా వరకు ఎమ్మార్పీఎస్.కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి,పానుగంటి బాబు, నాయకులు సదానంద్,వినయ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేష్, తూటి శ్రీనివాస్, ఎల్లస్వామి, పరశురామ్, కుమార్,యాదగిరి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**టీ మీడియా, ఫిబ్రవరి 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు.సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మతి తప్పిన మదపిచ్చోళ్లు..

వెలగబెడుతున్న ప్రొఫెషన్. కొందరమ్మాయిల్ని శారీరకంగా వాడుకుని, డ్రగ్స్‌కి బానిసలుగా మార్చి.. వీడియోకాల్స్ ద్వారా అశ్లీల చేష్టలకు పాల్పడి సదరు వీడియోల్ని తన దగ్గర భద్రపర్చుకోవడం.. ఇదే ఇతగాడి మేనరిజం..

బాత్రూముల్లో, బెడ్‌రూముల్లో స్పైకెమెరాలతో రికార్డ్ చేసిన వీడియోల్ని హార్డ్‌డిస్క్‌లో దాచుకున్నాడు. తనతో సన్నిహితంగా మెలిగిన అమ్మాయిల వ్యక్తిగత రహస్యాలన్నీ వీడి మెమరీ కార్డులో ఉండిపోయాయి. ఎవరైనా ఎదురుతిరిగి ప్రశ్నిస్తే వీడియోల్ని పబ్లిక్‌లో పెడతానని బ్లాక్‌మెయిల్‌కి దిగుతాడు. రాజ్‌తరుణ్ కేసులో ఆధారాల కోసం మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ తీసుకున్న లావణ్యకు%ౌ% అందులో ఉన్న వీడియోల్ని చూశాక మైండ్ బ్లాకైంది. 300 మంది అమ్మాయిల వీడియోలున్న ఆ హార్డ్ డిస్క్ ఇప్పుడు నార్సింగి పోలీసుల హ్యాండోవర్లో ఉంది. మస్తాన్ సాయి ట్రాప్‌లో చిక్కిన ఆ 300 మంది అమ్మాయిలిప్పుడు బితుకుబితుకుమంటూ బతుకుతున్నారు.

### అపరిచితుడి క్యారెక్టర్..పేరు దేవనాయక్ ది

పేరు దేవనాయక్. ఈ కథలో వీడిది అపరిచితుడి క్యారెక్టర్. ఒక అమాయక మహిళను స్నేహం పేరుతో నమ్మించి, న్యూడ్ వీడియోలు తీసి, బెదిరించి కోట్లు కొల్లగొట్టిన కేటుగాడు. హైదరాబాద్ అమ్మాయి.. నిడదవోలు అబ్బాయి. ఇదీ కథ పేరు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ విమెన్స్ హాస్టల్‌లో ఉంటున్న ఒకమ్మాయికి అనూష అనే మరొకమ్మాయి పరిచయమైంది. ఆమె ద్వారా పరిచయమైన మరోకడు దేవనాయక్. మాటామాటా కలిపి.. ఎనీటైమ్ ఏదైనా అవసరమొస్తే చెప్పు.. ఆదుకుంటా అంటూ ఆపద్బాంధవుడిలా ఫోజు కొట్టేవాడు.. ఆ తర్వాత ప్లాన్ ను అమలు చేసేవాడు..వన్ ఫైన్ మార్నింగ్ ఒక అగంతకుడి నుంచి ఫోన్ కాల్.. నీ న్యూడ్ ఫోటోలు నా దగ్గరున్నాయని బెదిరింపు. అడిగినంత ఇవ్వకపోతే సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్‌మెయిల్..! భీతావహురాలైన అమ్మాయి.. సాయం కోసం దేవనాయక్‌ను ఆశ్రయించింది. వాడి అంతు చూస్తా.. సెటిల్ చేస్తా అంటూ నమ్మబలికాడు దేవనాయక్. ఇదే అదనుగా.. కొంత ఖర్చవుతుంది అంటూ ఆమె దగ్గరనుంచి డబ్బులు రాబట్టుకోసాగాడు. సెటిల్మెంట్ విషయంలో గొడవ జరిగిందని, దెబ్బలు తగిలాయని, ఆస్పత్రి ఖర్చులని చెప్పి మరికొంత డబ్బు తీసుకున్నాడు. తీరా ఆరా తీస్తే.. ఫోన్ చేసి బెదిరించిన అగంతకుడే ఈ దేవాంతకుడని, అసలు సూత్రధారి ఈ అపరిచితుడేనని తెలిసి షాకయింది ఆ అమ్మాయి. నిడదవోలు పోలీసులు ఆశ్రయించి.. జరిగిందంతా చెప్పేసింది. కానీ.. అప్పటికే న్యూడ్‌ఫోటోల్ని చూపెట్టి.. 2 కోట్ల 53 లక్షలు లాగేసుకున్నాడు.

ఒక మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని.. బ్లాక్‌మెయిల్‌కి పాల్పడి ఈ రేంజ్‌లో దగా చేసిన దేవనాయక్.. ఇప్పుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడు. అతగాడి నుంచి కోటీ 81 లక్షలు రికవరైంది.

### వృద్ధురాళ్ళే వీడి టార్గెట్

వీడి పేరు మంజు.. కేరాఫ్ గుంటూరు జిల్లా పెదనందిపాడు. మద్యానికి బానిసై ఒళ్లు కొవ్వెక్కి.. కళ్లనిండా కామక్రోధాలు నింపుకుని.. జులాయిగా తిరుగుతుంటాడు. ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలపై తెగబడి అత్యాచారం చేసి హతమారుస్తాడు. 2023లో 85 ఏళ్ళ వృద్ధురాలిపై అత్యాచారం చేస్తే.. ఆమె తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. గత ఏడాది మార్చిలో మరొక వృద్ధురాలిని కూడా ఇలాగే చేశాడు. ఈ కేసులో రిమాండ్ ఖైదిగా ఉన్న మంజు ఈ నెల 1న బెయిల్‌పై విడుదలయ్యాడు. వీడు జైలుకెళ్లొచ్చినా వాడిలోపలుండే మృగం అలాగే ఉంది.పెదనందిపాడులో ఒక గుడిలో పనిచేసే రమణమ్మ అనే ముసలావిడ చనిపోయింది. ఆమె మెడపై తీవ్ర గాయాలుండడంతో అనుమానమొచ్చి పోలీసులు ఆరా తీశారు. ఆ ఇంటి సమీపంలోనే మంజు, అతని స్నేహితుడు సాంబ ఉండటంతో అనుమానం బలపడింది. స్థానికులిచ్చిన సమాచారం మేరకు ఫిర్యాదు రాసుకుని దర్యాప్తు చేస్తే.. రమణమ్మపై అత్యాచారం చేసింది మంజునే అని తేలింది. వాడి పేరు తలిస్తేనే వణుకుతోంది పెదనందిపాడు గ్రామం.

### తెలుగు రాష్ట్రాల్ని కలవర పెడుతోంది.

ఇలా కామ పిశాచులు పేట్రేగి పోవడం.. తెలుగు రాష్ట్రాల్ని కలవర పెడుతోంది. మతి తప్పిన.. మదమెక్కిన కామాంధులు ఎక్కడెక్కడ నక్కివున్నారో.. ఎప్పుడు ఎలా ఎవరి మీద తెగబడతారో అని బెదిరిపోవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా అమ్మాయిల జీవితాలను నాశనం చేయడానికి టార్గెట్ పెట్టుకుని మరీ వేటాడుతున్న తోడేళ్ల గురించి జనంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది .